# బీఎల్ డిసి సాంకేతికతో ప్రపంచంలోని మొదటి ఎయిర్ కూలర్ ని విడుదల చేసిన సింఫనీ

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** ఎయిర్ కూలర్లలో గ్లోబల్ లీడర్ అయిన సింఫనీ లిమిటెడ్ తాజాగా బీఎల్డీసీ టెక్నాలజీ ద్వారా నడిచే అత్యంత శక్తివంతమైన ఎయిర్ కూలర్ల శ్రేణిని ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రారంభించింది. ఇతర కూలర్లతో పోలిస్తే ఇవి 60% తక్కువ విద్యుత్తును వినియోగిస్తాయి, ఫలితంగా సంవత్సరానికి రూ.2000 వరకు కరెంటు బిల్లు ఆదా అవుతుంది.80 లీటర్లు, 55 లీటర్లు, 30 లీటర్ల వాటర్ ట్యాంక్ సామర్థ్యంతో బీఎల్డీసీ శ్రేణిలో 3 మోడళ్లను కంపెనీ విడుదల చేసింది. 7 స్పీడ్ ఆప్షన్లు, 8 గంటల వరకు నైట్ స్లీప్ మోడ్, టచ్ స్క్రీన్ కంట్రోల్ ప్యానెల్, వాటర్ ట్యాంక్ ఖాళీ అయితే అలారం లాంటి అదనపు ఫీచర్లు కూడా ఇందులో ఉన్నాయి.